తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శనివారం
1 మార్చి 2025

పేజీలు : 08



# భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- విద్యార్థులకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి హితబోధ
- సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన ప్రాజెక్టులకు అభినందనలు




హైదరాబాద్ (జనంసాక్షి)
హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి లాలాపేట్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను, శ్రద్ధను అభినందించిన ఆమె, విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే, నూతన టెక్నాలజీలు, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పురోగతులను అభివృద్ధి చేసి, మన భారతదేశాన్ని, ప్రపంచాన్ని వైజ్ఞానికంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపై ఉందని ఆమె ప్రస్తావించారు. "ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థులకు జ్ఞానానికి ప్రేరణగా నిలుస్తాయి. ఇది వాళ్ళలో పరిశోధనాత్మక ఆలోచనలను పెంచి, భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త మార్గాలను అందించేందుకు ఉపయోగపడుతుంది" అని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులు, మోడళ్లు, అన్వేషణాత్మక పరిశోధనలు ప్రతిభావంతంగా దర్శనమిచ్చాయి. విద్యార్థుల జట్టు ఒకరికొకరు సహకరించి ప్రదర్శించిన ప్రాజెక్టులు ప్రత్యేకంగా మెచ్చుకోదగినవిగా నిలిచాయి. డిప్యూటీ మేయర్ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు వారి సహకారం అందించాలని కోరారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ పురోగతికి బలమైన పునాది వేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ బాలు నాయక్, హెడ్మాస్టర్ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## చికిత్స కోసం ఆసుపత్రికి వెళితే పేషెంట్ బంగారు మంగళ సూత్రం మాయం

- జెఆర్ రెడ్డి లయన్స్ ఆసుపత్రిలో సిబ్బంది నిర్వాకం
- మీడియాతో చెప్పి గోడువెళ్ళబోసుకున్న బాధితురాలు ప్రత్యూష

మెయిన్‌లో



## పురుగుల మందు తాగి ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య

**యాచారం, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :**
యాచారం మండల పరిధిలో యాచారం గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం గాండ్లగూడకు చెందిన ఆర్టీసీ కండక్టర్ అంజయ్య పురుగుల మందు తాగడంతో స్థానికులు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం చికిత్స నిమిత్తం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యాచారంలో కండక్టర్ అంజయ్య చనిపోవడం తో కుటుంబ సభ్యులు రోద్దున పడ్డారు. ఆయన మృతి పట్ల గ్రామములో విషాదఛాయాలు అలుముకున్నాయి ఆయన అంతక్రియలకు ఆర్టీసీ యాజమాన్యం, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు. కండక్టర్ ఉద్యోగం ఆయన భార్యకు ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరినట్టు తెలిసింది

## హైదరాబాద్ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు



- నగర యువత భవిష్యత్తు మెరుగు పరిచే దిశగా జీహెచ్‌ఎంసీ చర్యలు
- మల్లేపల్లి లైట్‌హౌస్ సెంటర్ ప్రారంభం
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28(జనంసాక్షి):**
హైదరాబాద్ యువత భవిష్యత్తును మెరుగుపరిచే దిశగా జీహెచ్‌ఎంసీ చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా లైట్‌హౌస్ కేంద్రాల ద్వారా యువతకు నైపుణ్యాన్ని పెంపొందించి, ఉద్యోగ అవకాశాలు అందించడమే లక్ష్యమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ యువతకు ఉద్యోగ అవకాశాలు పొందేందుకు, స్వయం ఉపాధి అభివృద్ధి చేసుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని మొజంపురా బజార్ ఘాట్‌లో ఏర్పాటు చేసిన మల్లేపల్లి లైట్‌హౌస్ సెంటర్‌ను శుక్రవారం జీహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

మిగతా మెయిన్‌లో

## షార్ట్ సర్క్యూట్‌తో మణికొండలో అగ్నిప్రమాదం

### ఓ అపార్ట్మెంట్ గ్రౌండ్‌ఫ్లోర్‌లోని కిరాణ షాప్ ఫ్రిడ్జ్ షార్ట్ సర్క్యుట్



- మంటలు చెలరేగి, పేలిన కారు సిలిండర్
- ఊపిరాడక ముగ్గురు సజీవ సమాధి
- గాయపడిన ఐదుగురిని ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు

మెయిన్‌లో




## రిటైర్మెంట్ అనేది జీవితంలో కొత్త అధ్యాయం

- పదవీ విరమణ పొందిన 15 మంది జిహెచ్‌ఎంసి ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు
- ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం
- అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్

**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 28(జనంసాక్షి):**
ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అడిషనల్ కమిషనర్ (అడ్మిన్) వేణుగోపాల్ అన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో వివిధ కేటగిరీల లో పనిచేసిన 15 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో

లోపలి పేజీలో

# భక్తుల సౌకర్యార్థం నీటి సమస్యకు పరిష్కారం

- ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్య విఠల్ నాయక్



**తాండూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** భక్తుల సౌకర్యార్థం నీటి సమస్య తలెత్తకుండా బోరు మోటర్ వేయించడం జరిగిందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి తండా యాడి బాపు గడ్ దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంలో ఈ నెల 20వ తేదీన సద్గురు సంత సేవాలాల్ జయంతి ఉత్సవాలకు తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇక్కడికి విచ్చేసే భక్తులకు త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని త్రాగునీటి సమస్య తీర్చేందుకు గాను తన వంతు సహాయంగా తాగునీటి కోసం లక్ష 14 వేల రూపాయలు విరాళంగా ఇస్తున్నానని మాట ఇచ్చారు.వర్య విఠల్ నాయక్ ఇచ్చిన మాట ప్రకారం 21 తేదీన బోరు వేయించి మోటర్ పంప్ సెట్ ను బిగించారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రం ఫౌండర్ ట్రస్టీలు సురేందర్ నాయక్ మహారాజ్, శాంత దేవిలతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి త్రాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్యవిఠల్ నాయక్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీటి దాహార్తిని తీర్చేందుకు గాను బోరు మోటారు వేయించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు..దేవస్థానం ఫౌండర్ ట్రస్టీలు సురేందర్ నాయక్ మహారాజ్ శాంతి దేవీలు మాట్లాడుతూ భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించిన విఠల్ నాయక్ కు ముందుగా కృతజ్ఞతలు అని ఆయన మేలు జీవితంలో మరిచిపోమని ఆ దేవదేవుడు పరమేశ్వరుడు ఆయురారోగ్యాలు కల్పించి ఉన్నత పదవులు అధిరోహించి పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. రానున్న రోజుల్లో ఇక్కడి ప్రాంతం పుణ్యక్షేత్రంగా మారనుందని దాదాపు రెండు కోట్ల రూపాయల తో శివాలయం సేవాలయం శ్రీ మావురాల ఎల్లమ్మ దేవాలయం ,ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మిస్తామని అన్నారు.అందుకుగాను భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# చదువుపై శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించండి

**ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**హయత్ నగర్, ఫిబ్రవరి 28 జనం సాక్షి :** మాన్సూరాబాద్ డివిజన్, చిత్రసీమ కాలనీలో ఉన్న ప్రభుత్వ బిసీ గర్ల్స్ హాస్టల్‌ను ఎల్‌బి నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు బాలికలు మాకు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. స్పందించిన సుధీర్ రెడ్డి తప్పకుండా అధికారులతో మాట్లాడి మీ సమస్య లను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. దానిలో భాగంగా హాస్టల్ వారికి తన వంతుగా వాటర్ ప్యూరిఫైయర్ ను హాస్టల్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ, మా నాయకుల దృష్టికి కానీ తీసుకొస్తే తప్పకుండా పరిష్కారం చేస్తామని వారు హామీ ఇచ్చారు. రాబోయే పరీక్షల మీద శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించాలని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, సూరజ్ యస్వాని, విజయ్ భాస్కర్ రెడ్డి, జగదీష్ గౌడ్, కడమంచి ఆనంద్, హాస్టల్ సిబ్బంది రమేష్, సంధ్య, విఠల్, తదితరులు పాల్గొన్నారు.





## ముందస్తు అడ్మిషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**డిఐఈఓ ఎంక్యా నాయక్‌కి వినతిపత్రం**

**రంగారెడ్డి :** జిల్లాలోని నారాయణ, శ్రీ చైతన్య, శ్రీ వశిష్ట, క్షేత్ర, యువ కాలేజ్ ల వంటి కార్పొరేట్ కళాశాలలు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి (టిఎస్ బిఐఈ) నిబంధనలను ఉల్లంఘిస్తూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని. ఎస్ ఎస్ సి పరీక్షలు పూర్తి కాకముందే తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల్ని అడ్మిషన్ల కోసం బలవంత పెడుతున్నారని, ఈ వ్యవహారాన్ని అరికట్టాలని, నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి (డిఐఈఓ) ఎంక్యా నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా గర్ల్స్ కన్వీనర్ కె. శ్రావణి, జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి చింత వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వి. శివ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, ఫిబ్రవరి 28 జనం సాక్షి :** హయత్ నగర్ డివిజన్‌లోని శారదా నగర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తా, చెదారానికి నిప్పంటించడం వలన పక్కనే ఉన్నటువంటి ఎండిపోయిన చెట్లకు, గడ్డికి నిప్పంటుకోవటంతో అది కాస్త పెద్దదిగా మారి మంటలు ఎగిసిపడుతున్నాయని సమాచారం రావడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి, ఘటన స్థలాన్ని ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్త, చెదారాన్ని నిప్పంటించటం లాంటివి చేయకూడదని, వేసవి కాలం లో చెట్లని ఎండిపోయి కొంచం నిప్పు అంటిన అది పెద్దగా మారే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. కావున ప్రజలు వేసవి కాలం లో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. అగ్ని ప్రమాదం పట్ల వెంటనే స్పందించి మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బందిని వారు అభినందించారు.





## రిటైర్మెంట్ అనేది జీవితంలో కొత్త అధ్యాయం

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రిటైర్మెంట్ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ సహజమని, రిటైర్మెంట్ అనేది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.

పదవీ విరమణ పొందిన వారి వివరాలు

చార్మినార్ జోన్ జాయింట్ కమిషనర్ ఎశైలజ, రాజేంద్రనగర్ ఆడిట్/అకౌంట్ సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ షేక్ అబ్దుల్ సత్తార్, రాజేంద్రనగర్ సర్కిల్-11 హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం శానిటరీ సూపర్ వైజర్ డి క్రిష్ణ కిషోర్, ఎల్బీనగర్ సర్కిల్-4 ట్యాక్స్ సెక్షన్ సూపరింటెండెంట్ డి నర్సింహా, చార్మినార్ సర్కిల్-9 ట్యాక్స్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ రహమతుల్లా బేగ్, గోషామహల్ సర్కిల్ -14 హెల్త్ సెక్షన్ కామాటన్ శారద, కార్వాన్ సర్కిల్-13 టౌన్ ప్లానింగ్ విభాగం కామాటి నర్సింహా చారి, ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ కంట్రోల్ సెల్ -2 మాన్ మజ్దూర్ రాజు, సర్కిల్ -2 ఉప్పల్ హెల్త్ అండ్ శానిటేషన్ పి హెచ్ వర్కర్ ఇ నర్సింహా, సర్కిల్-12 మెహిదీపట్నం కామాటన్ ఎన్ సద్గున, కామాటి అమీర్ అలీ, అర్బన్ ఫారెస్ట్రీ హెడ్ ఆఫీస్ చౌకీదార్ ఎ ఆనంద్, సర్కిల్ -9 చార్మినార్ యు ఎం ఎస్ సెక్షన్ ఫీల్డ్ వర్కర్ కె యాదగిరి, సర్కిల్-2 ఉప్పల్ హెల్త్ అండ్ శానిటేషన్ పి హెచ్ వర్కర్ ఎ బాలయ్య, సర్కిల్-27 అల్వాల్ పి హెచ్ వర్కర్ సి ఆగమ్మ పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, జాయింట్ కమిషనర్ రెవెన్యూ కులకర్ణి,ఏఎంసి లు జీవన్ కుమార్, శారద, సహ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల దాహాన్ని తీర్చుదాం - కొప్పుల నర్సింహ్మ రెడ్డి

**హయత్ నగర్ ఫిబ్రవరి 28 జనం సాక్షి :** మన్సూరాబాద్ డివిజన్ కాస్మోపాలిటన్ కాలనీ లో వేసవి కాలం దృశ్య మూగజీవాలకు ప్రతి ఒక్కరి ఇంటి బయట వాటి దాహాన్ని తీర్చేందుకు నీళ్లను ఏర్పాటు చెయ్యాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, జిహెచ్ఎంసి వెటర్నరీ సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం వివిధ కాలనీ లలో అందరూ వారి వాకిలి పైపులతో కడగకుండా ఒక బకెట్ నీళ్లతో చల్లుకోవాలని చెప్పారు. ఇతర అవసరాలకు వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీళ్లను వృధా చెయ్యొద్దని సూచించారు. ఎల్బీనగర్ ప్రజలందరూ మూగజీవాలు నీళ్లు తాగేందుకు ప్రతి ఒక్కరి ఇంటి బయట నీళ్లను బకెట్లలో, టాబ్బులలో, పెద్ద బాటిల్స్ ని కట్ చేసి వాటిలో ఏర్పాటు చేయ్యాలని కోరారు.

## జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్న అశోక వన్ మాల్

**ఖైరతాబాద్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** క్రిమ్సన్ (గ్రూప్ ఆఫ్ స్కూల్స్(సెయింట్ ఆండ్రూస్ హైస్కూల్ సుచిత్ర, సెయింట్ మైఖేల్స్ స్కూల్ అల్వాల్)తో కలిసి, యువ మేధస్సు యొక్క సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రదర్శించే ఉత్సాహపూరితమైన సైన్స్ ఫెయిర్‌ను అశోక వన్ మాల్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మాయిశ్చర్ సెన్సార్ డ్రిప్ ఇరిగే షన్ సిస్టమ్, ఎల్పీజీ లీకేజ్ డిటెక్టర్, రైల్వే స్టేషన్లలో స్మార్ట్ పవర్ కంట్రోలర్, ఆర్ఎఫ్ఐడీని ఉపయోగించే స్మార్ట్ మెడిసిన్ బాక్స్, మినీ రోబో, 3డీ ప్రింటింగ్ మెషిన్ వంటి అనేక ప్రాజెక్టులు ఉన్నాయి. విద్యా ర్థులు తమ ప్రాజెక్టులను మాల్ సందర్శకులకు ఉత్సాహంగా ప్రదర్శించారు. తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు ఈ కార్యక్రమంను ప్రశంసించారు. ఈ సందర్భంగా అశోక డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమి టెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్ జైదీప్ రెడ్డి మాట్లా డుతూ విద్య, ఆవిష్కరణలను పెంపొందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ మా సందర్శకులకు స్ఫూర్తిని అందిస్తూనే విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. అభ్యాసం, సృజనాత్మకతను ప్రోత్సహించే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి గర్విస్తున్నామన్నారు.

## భగయత్‌లో ప్రత్యేక పూజలు



**ఉప్పల్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** ఉప్పల్ భగాయత్‌లో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు.ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల యువకుడికి ఓయూ డాక్టరేట్

- భూకంపాలను ముందుగానే గుర్తించే విధానంపై అధ్యయనం
- ఎస్‌కేఎన్ఆర్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన డా. అనుమల్ల శ్రీధర్



**హైదరాబాద్ :** భూకంపాలను ముందుగానే గుర్తించి, నియంత్రణ చర్యలకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసినందుకు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన అనుమల్ల శ్రీధర్‌కు దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థ అయినా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో జియోఫిజిక్స్‌లో పీజీ పూర్తి చేసి, ప్రొ. రామరాజ్ మాథుర్ మార్గదర్శకత్వంలో రీసెర్చ్ స్కాలర్‌గా భూకంపాల గుర్తింపునకు ఆధునాతన పద్ధతులు, విపత్తు నిర్వహణ సంసిద్ధత వ్యూహాలను మరింత బలోపేతం చేయడంపై శ్రీధర్ అధ్యయనం చేశారు. దేశంలోని "దక్షిణ అండమాన్‌లోని పోర్ట్ బ్లెయిర్ లో షాలో యాక్టివ్ ఫాల్ట్ సిగ్నేచర్‌లను గుర్తించే రిమోట్ సెన్సింగ్ జియోఫిజికల్ టెక్నిక్స్" అనే అంశంపై లోతైన పరిశోధన చేశారు. భూకంపాలు రాక ముందే గుర్తించడమే ఈ అధ్యయనం లక్ష్యం కాగా, పోర్ట్ బ్లెయిర్ భూకంపం తర్వాత అధునాతన ఫాల్ట్ డిటెక్షన్ పద్ధతుల అవసరాన్ని తన పరిశోధన ద్వారా చాటి చెప్పారు. జియోలాజికల్ సర్వే కోసం అయస్కాంత, విద్యుదయస్కాంత పరికరా లను ఉపయోగించి సరికొత్త విధానానికి రూపకల్పన చేయగా, దీని ద్వారా భూకంప అంచనా, విపత్తుల నిర్వహణకు అవసరమైన సమా చారాన్ని సేకరించే వీలు కలిగింది. తన అధ్యయనం ద్వారా ప్రభుత్వ సంస్థలు విపత్తు నిర్వహణ బృందాలను ముందుగానే అప్రమత్తం చేసే అవకాశం ఉంటుందని, అదేవిధంగా ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను సంసిద్ధత వ్యూహాలను మెరుగుపరచడానికి కచ్చితమైన సమాచారం తో సన్నద్ధం చేయడానికి తోడ్పడతుందని శ్రీధర్ పేర్కొన్నారు. ఈ అధ్యయనం కోసం భౌగోళిక ప్రక్రియలు, ఊహించని సహజ దృగ్విష యాల యొక్క విస్తృత అవగాహనను పెంచేందుకు భౌగోళిక భౌతిక శాస్త్రంలో భవిష్యత్ పురోగతికి మార్గం సుగమం చేస్తుందన్నారు.

**జియోఫిజిక్స్‌పై మక్కువతో...**

భూగర్భంలో జరిగే అంతు చిక్కని రహస్యాలను తెలుసుకోవాలనే జిజ్ఞాసతో మొదలైన శ్రీధర్ ప్రయాణం... అదే విభాగంలో డాక్టరేట్ పొందే వరకు సాగింది. ఆయన ఆసక్తిని గమనించి ప్రొ. రామరాజ్ మాథూర్ ప్రోత్సాహించడంతో ప్రకృతి విపత్తులకు సమర్థవంతంగా సన్నద్ధమయ్యే అవకాశం కల్పించే ఆధునాతన విధానానికి శ్రీధర్ రూపకల్పన చేసే స్థాయికి ఎదిగారు. శాస్త్రీయ అధ్యయనంపై మక్కువతో ఉస్మానియా యూనివర్సిటీలో స్కాలర్ గా చేరి ఎనిమిది జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్‌కు తన పరిశోధన అనుభవాలను పంచుకున్నారు. అదే విధంగా మరో ఐదు ఎడ్యుకేషన్ సెమినార్‌ల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ రంగంలో తన నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.

**ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కాలేజీ విద్యార్థే...**

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన శ్రీధర్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ పీజీ కాలేజీలో చదివారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీలో జియోఫిజిక్స్ విభాగంలో చేరారు. ఆ తర్వాత నిర్వహించిన పీహెచ్‌డీ ఎంట్రెన్స్ ద్వారా ఉస్మానియా యూనివర్సిటీలోనే రీసెర్చ్ స్కాలర్‌గా చేరి ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి విపత్తుల నిర్వహణ సవాళ్లను అధిగమించే నూతన విధానంపై అధ్యయనం చేశారు. తన పరిశోధనతో ముఖ్యంగా భూకంపాల విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ , ఆస్తి నష్టాన్ని తగ్గించుకునేందుకు దోహదపడుతుందనీ, మరిన్ని ఆధునాతన విధానాలను ఆవిష్కరించేందుకు బాటలు వేస్తుండటం గర్వంగా ఉందన్నారు. కాగా శ్రీధర్ అత్యున్నత ప్రతిభతో డాక్టరేట్ పొందడంపై ఓయూ విభాగం బోధన సిబ్బందితోపాటు, జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## సైన్స్‌తోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉంటుంది

**చౌదర్‌పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్**

**బొంరాస్ పేట,ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలను పెంచుకోవాలని,సైన్స్ తోనే దేశ భవిష్యత్తు ముడిపడి ఉంటుందని చౌదర్పల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రవీందర్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు సైన్స్ కు సంబంధించి ప్రయోగాలు చేయడం సంతోషకరమని వీరిని ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.విద్యార్థులు తయారుచేసిన పలు మోడల్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు డు వెంకట్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు సర్దార్, కిషన్, ప్రశాంత్, జ్యోతి, కుమార్ తదితరులు ఉన్నారు.

## టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియా 2కె25 పోస్టర్ ఆవిష్కరణ



**ఉప్పల్ (జనం సాక్షి):** ఓయూ టెక్నాలజీ కళాశాలలో మూడు రోజుల పాటు ఏప్రిల్ 23, 24, 25వ తేదీలలో జరిగే టెక్నో స్మానియా 2కె25 బ్రోచర్, పోస్టర్ లను ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. కుమార్ మొలుగరం శుక్రవారం ఆవిష్కరిం చారు. ఈ కార్య క్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేందర్ కుమార్ నాయక్, టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వి. రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న ఇంచార్జ్ ఎంపిఓ కే.జయకర్



**బషీరాబాద్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలో భోజ్యానాయక్ తండాలో గ్రామ పంచాయతీ నుండి నూతన గృహ నిర్మా ణానికి అనుమతులు లేకుండా అక్రమం గా,రోడ్డును ఆక్రమించుకొని గృహ నిర్మా ణం చేస్తున్నారని,గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఇంచార్జ్ ఎంపిఓ కే. జయకర్ గ్రామ పెద్దల సమక్షములో వెంటనే నిలిపివేసి గ్రామ పంచాయతీ అనుమతులు పొందిన తర్వాత గృహ నిర్మాణాలు నిర్మాణం చేపట్టాలని చెప్ప డం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటప్ప, గ్రామస్తులు ఉన్నారు.

## పుడమి పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**విద్యార్థులు తయారు చేసిన వివిధ స్టాల్స్‌ను ఆసక్తిగా తిలకించిన తల్లిదండ్రులు**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28(జనం సాక్షి) :** సివి రామన్ జయంతి సందర్భంగా ఇబ్రహీం పట్నం మండలం రాయపోల్ పుడమి పాఠశా లలో సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను తల్లిదండ్రులు ఆసక్తిగా చూడటం జరిగింది ఈ కార్యక్రమం లో స్కూల్ చైర్మన్ పవన్ సెక్రటరీ రాము మాజీ చైర్మన్ సురేందర్ ప్రిన్సిపాల్ రాజు స్కూల్ ఇంచార్జి నవీన్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మంచిరేవులో వేడుకగా శివరాత్రి ఉత్సవాలు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి28(జనం సాక్షి)**

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంచి రేవులోని వీరభద్ర స్వామి మచిలేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి పల్లకి సేవ తో శివరాత్రి ఉత్సవాలు ముగిసాయి. శుక్రవారం తెల్లవారుజామున పల్లకిలో వీరభద్ర భృంగీశ్వర స్వామి వార్లను ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారి ఊరేగింపులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ స్వామి వారి పల్లకి మోసారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అగ్ని గుండముల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్, మాజీ సర్పంచులు, మాజీ వైస్.ఎం.పి.పి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు




**కొడంగల్ ,ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ లో ఏఎస్ కంప్యూటర్స్ తాండూర్ మరియు కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏఎస్ కంప్యూటర్స్ ప్రతినిధి పద్మనాభరెడ్డి అతిథిగా హాజరై పోటీపరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.కార్యక్రమము భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు కే.అన్నపూర్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయాన్ని నేర్చుకునే ముందు కార్య కరణ సంబంధాన్ని తెలుసుకోవాలని తద్వారా శాస్త్రీయ వైఖరిని అలవర్చుకోవాలని తెలియజేశారు. సర్ సీవీ రామన్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫీయాఖానమ్,ఐక్యుఎసి సమన్వయకర్త టి.రాంబాబు అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని పెంచడంలో ఉపాధ్యాయులదే పాత్ర కీలకం

**మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు**

**కీసర , ఫిబ్రవరి 28(జనం సాక్షి):** శుక్రవారం రోజున నేషనల్ సైన్స్ డే సందర్భంగా నాగారం , దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని బండ్లగూడ నాగారం లోని ఎంజెపిటిబిసి డబ్ల్యూ ఆర్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ నాటి నుండి నేటి వరకు ఎన్నో దశలవారీగా అభివృద్ధి చెందిందని, ఎంతో మంది సైంటిస్టులు సైకిల్ నుండి విమానం వరకు, అలాగే కంప్యూటర్, మొబైల్ ఎన్నో రకాల వస్తువులను కనిపెడుతూ మానవ మనుగడకు తోడ్పడుతూ వస్తున్నారనీ కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ షకీనా మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ఆత్మస్థైర్యాన్ని పెంచే విషయంలో ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సైదులు, నాగారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కిష్టన్న గారి లింగం, ఆంజనేయులు, వామన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాల వాడకంపై విద్యార్థులకు అవగాహన

**ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్**

**తాండూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి)**

మత్తు పదార్థాల వాడకం పై విద్యార్థులకు ఎక్సైజ్ బాలగంగాధర్ అవగాహన కల్పించా రు. శుక్రవారం తాండూర్ మండలం చెంగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై పూర్తి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసైతే జీవితాలు తారుమారు అవుతాయని తెలిపా రు. విద్యార్థి దశ నుండి మంచి అలవాటు లను అలవర్చుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు బానిసైతే జీవితం ఆగమ్య గోచరంగ మారుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్ మరియు సిబ్బంది భీమయ్య, రమేష్, మహేష్, కిషోర్ ,సతీష్ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ చెంగోల్ యొక్క శ్రీ ప్రిన్సిపాల్ నర్ష నాయక్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో





**హయత్ నగర్, ఫిబ్రవరి 28 జనం సాక్షి :** ఆదిభట్ల లోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం నాడు సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు గణిత, భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలు, రోబోటిక్స్ లకు సంబంధించిన తదితర నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ప్రతి ఒక్కరిని అబ్బురపచ్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అసోసియేట్ డైరెక్టర్ ఇన్ ఇన్ డైఫిఫ్ చిల్లె టెక్నాలజీ రామకృష్ణ, దిల్సుక్నగర్ శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సతీష్ లు హాజరైనారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ విద్యార్థులో దాగివున్న సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వెంకట రెడ్డి, రవీందర్ రెడ్డి, కో ఆర్డినేటర్లు పుల్లారావు, రవి, రఘు వంశీ, జితేందర్, ప్రిన్సిపాల్స్ సతీష్, హుస్సేన్, మంగళ గౌరి, వైస్ ప్రిన్సిపల్ వాహిని, డీన్స్ మహిపాల్ రెడ్డి, సాయికుమార్, ప్రవీణ్, ఇన్చార్ లు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువు డాక్టర్ పాపయ్య కు ఆత్మీయ సత్కారం



**హయత్‌నగర్, (జనం సాక్షి) :** నల్లగొండ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో ఇంచార్జ్ ప్రాధానాచార్యులుగా ఉన్న మల్యాల పాపయ్య "టీచింగ్ ఆప్టిట్యూడ్ అండ్ పెడగాగిక్ ప్రాక్టీస్ అమాంగ్ సోషల్ సైన్స్ టీచర్స్" అనే అంశం పై చేసిన పరిశోదన కు ఇటీవలే ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టరేట్ పొందారు. డాక్టర్ పాపయ్య శిష్యులు అనుముల శ్రీనివాసు, శివశెట్టి శివ ప్రసాద్ లు గురువు ఇంటికి వెళ్ళి ఆత్మీయ సత్కారం చేశారు. చిన్ననాటి తరగతులు బోదించిన గురువులను సత్కరించుకునే అవకాశం రావడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్బంగా పాపయ్య మాట్లాడుతూ ఉపాద్యాయుడు నిరంతర విద్యార్థి అందుకే ఒక పక్క భావిబారత ఉపాద్యాయులను తయారు చేస్తూనే, తాను ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పరిశోదన చేశానని అన్నారు. దేశ భవిష్యత్తు అంతా తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని అన్నారు. యువత ఉపాద్యాయ రంగాన్ని వృత్తిగా స్వీకరించాలని కోరారు.

## నిమ్స్ హాస్పిటల్లో ఉద్యోగుల పదవీ విరమణ

### ఉద్యోగులను ఘనంగా సన్మానించిన ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్



**ఖైరతాబాద్, (జనం సాక్షి) :** నిమ్స్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఆసుపత్రి మొదటి అంతస్థులోని లెర్నింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ డా.శాంతివీర్ వారిని ఘనంగా సత్కరించి, వారు ఆసుపత్రికి అందించిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందు తున్న వారిలో టి.ఆర్ నాగేంద్రమణి(డిపిఎ), ఆర్.సుధీర్(హెల్త్ ఇన్స్ పెక్టర్), వి.సుదర్శన్ (సీనియర్ అసిస్టెంట్), ఎమ్.రీటా సలోమి (సీనియర్ ఏన్ మ్), టి.సాయిబాబా(థెటర్ అసిస్టెంట్) ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ లిజా రాజశేఖర్, డా.వైఎస్ఎన్ రాజు, డా.మల్లికార్జున శెట్టి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుజాత, సత్య గౌడ్, మీడియా రిలేషన్ ఆఫీసర్ శ్రీనివాసులు, డా.సల్మాన్, ఆశలత, శాంతి, వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసంగించారు.




## శ్రీ నేతాజీ విద్య భవన్ స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు

**కొడంగల్,ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణం కేంద్రంలో శ్రీ నేతాజీ విద్య భవన్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పాలమూరు యూనివర్సిటీ డాక్టర్ పి.శివ కుమార్ సింగ్ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే భారత దేశానికి కీలకం అని కొనియాడారు. విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక నమూనాలను వీక్షించి,వాటి గురించి అడిగి తెలుసుకొని వారిని అభినందించారు.సి.వి రామన్ దేశానికి అందించిన సేవలను, పరిశోధనలను గుర్తు చేసారు .ఈ సందర్బంగా తల్లి దండ్రులు, ఇతర వీక్షకులు పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ అభిలాష్ రెడ్డి ,ప్రిన్సిపాల్ వంశీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తాసిల్దార్ అనుమతి లేకుండా మైనింగ్ పనులు

### గ్రామస్తుల ఫిర్యాదుతో అధికారుల అలజడి

**జిల్లేడు చౌదరిగుడా, జనంసాక్షి:** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల పరిధి పద్మారం గ్రామ శివారులో మైనింగ్ మాఫియా కన్ను పడింది. 185 సర్వే నెంబర్ భూమిలో పగా వేసింది. పద్మరం, ఒకపక్క వీరన్నపేట్ గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా కుస్తీ పోటీలు



**బషీరాబాద్,ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా శ్రీ మహాదేవలింగేశ్వర స్వామి జాతర నిర్వహించి, కుస్తీ పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది.కుస్తీ పోటీలలో కర్ణాటక,తెలంగాణ రాష్ట్రంలో నుండి కుస్తీ పైల్వాన్లు పోటీలు పడి కర్ణాటక రాష్ట్రం,జిల్లా కాలబుర్గి,బేలంగి వాసి సిద్ధప్ప మొదటి స్థానంలో నిలిచి పది తులాల వెండి కడియాని కైవసం చేసుకున్నారు.రెండవ స్థానం కర్ణాటక రాష్ట్రం,జిల్లా కలబుర్గి,లాతుర్ వాసి సంతోష్ పాటిల్ రెండో స్థానంలో బహుమతి ఐదు తులాల వెండి కడియాని సొంతం చేసుకున్నారు.అదేవిధంగా మహాదేవ లింగేశ్వర స్వామి కలశం వ్యాపారవేత హారతి ఒక లక్ష 5వేల ఒక్క రూపాయికి కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వై. వెంకటేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్,ఎస్.ఐ పి.శంకర్,గ్రామ పెద్దలు మాణిక్ రెడ్డి,మునీందర్ రెడ్డి,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మంది రంలో శుక్రవారం మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని మండల పంచాయతీ అధికారి రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా మహేశ్వరి, సంపత్ కుమార్ రెడ్డి,గౌరవాధ్య క్షులుగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శులుగా సిద్దయ్య, కార్తీక్, కోశాధికారిగా ఎన్. రాజేష్, కన్వీనర్లుగా శివలింగప్ప,నక్షత్ర, గౌరవ సలహాదారులుగా ఐ.రాజేష్,సువర్ణ, జాయింట్ సెక్రటరీగా బసంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సోనీ, అండాలు, శోభ,రమేష్, హర్షద్, నరేందర్, నర్సింలు, మల్లేశం, ప్రభాకర్, శ్రీనివాస్, యాదయ్య, ప్రమోద్, వీరన్న ,చైతన్య ఉన్నారు

# విద్యార్థులకు స్వేచ్ఛనిస్తే అద్భుతాలను సృష్టిస్తారు

**షహనా డాక్టర్ పి విజియన్**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** విద్యార్థులు ఎంతో వేగంగా ఆలోచిస్తుంటారని, అనునిత్యం కొత్తదనం కోసం పరితపించే నూతన శాస్త్రవేత్తలని, వారికి తగిన స్వేచ్ఛను ఇవ్వగలిగినప్పుడు ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో ఆశ్చర్యమేమీ లేదని డాక్టర్ పి. విజయ అన్నారు. ఈ మేరకు నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి యేటా ఫిబ్రవరి 28న నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ వాణి ప్రసాద్ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఎక్స్పో - 2025 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు తయారుచేసినటువంటి వివిధ నమూనాలను ఆసక్తిగా పరిశీలించి వాటి పనితీరునుగురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో డాక్టర్ పి. విజయ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సైన్స్ డే రోజున ఆయా తరగతుల విద్యార్థులు తయారుచేసి



వివిధ ప్రాజెక్టులు, సహజ సిద్ధమైన శాస్త్ర సాంకేతిక నమూనాలు ఇతర విద్యార్థులలో పోటీ తత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించడానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. నేటి బాలలే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని కొత్త కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టడం ద్వారా రేపటి సైంటిస్టులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థుల ందరూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభకు సాన పెట్టుకోవడం, నూతన ఉత్సాహాన్ని కనబరచడం అభినందనీయమని, రాబోయే కాలంలో విద్యార్థులు గొప్ప సైంటిస్టులుగా ఎదగాల్సిన అవసరం ఉందని వారు ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈ



సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలలో బోధనతోపాటు, విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించుకొని వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. శ్రీ చైతన్య పాఠశాల అంటేనే ఓవైపు బోధన, ఇంకోవైపు పోటీ తత్వం, మరోవైపు సృజనాత్మకతకు నిదర్శనమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఏజీఎం. శివరామకృష్ణ, ప్రాంతీయ ఇంచార్జ్ పద్మజ, అకాడెమిక్ డీన్ వి. రాజేష్ కుమార్, శ్రీనివాసరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం

**తాండూరు ఫిబ్రవరి 28 (జనం సాక్షి)** బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్ ప్రమాదంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటనలో తెలిపారు.చెంగోల్ సమీపంలో బైపాస్ రోడ్డు పై జరిగిన రోడ్డు ప్రమాదంలో చెంగోల్ గ్రామానికి చెందిన ఈడ్గీ నర్సింహులు గౌడ్,గోపయ్య గౌడ్ తండ్రి కొడుకులు మరణించడం బాధాకరమైన విషయమని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వపరంగా అందాల్సిన ఆర్థికపరమైన ప్రయోజనాలు బాధిత కుటుంబానికి అందే విధంగా చూస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు.

# ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న తపస్ బృందం



**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి) :** మండల పరిధిలోని శేరిగూడ ప్రాథమిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు సుజాత ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం శేరిగూడ పాఠశాల హెచ్ఎం రాపోలు ప్రవీణ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.సుజాత 2002 వ సంవత్సరంలో పూర్వపు మహబూబ్నగర్ జిల్లా నారాయణపేట ప్రాంతంలోని ఊట్కూరు మండలంలో టీచర్ గా జాయిన్ అయ్యి ఆ తర్వాత అమన్ గల్ మండలంలో, మాడుగుల మండలంలో విధులు నిర్వహించి, 2024 సంవత్సరం జూలై నెలలో జరిగిన సాధరణ బదిలీలలో ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగూడ పాఠశాలలో జాయిన్ అయి 61 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉద్యోగ విరమణ పొందడం జరిగింది. ఈ ఉద్యోగ విరమణ అభినందన సభకు హాజరై తపస్ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వడ్ల రాజేందర్, రాపోలు ప్రవీణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో సుజాతను శాలువతో సన్మానం చేసి మెమొంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ, ఉపాధ్యక్షులు ఉదారి నరసింహ, మండల మీడియా కన్వీనర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు

# మల్లప్పగుట్ట ఆలయ అభివృద్ధికి దాతల సహకారం

- విరాళాలు అందించిన దాతలకు అభినందనలు
- ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు ఏమిరెడ్డి పాండురంగారెడ్డి



**తలకొండపల్లి ఫిబ్రవరి 28(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లాలోనే పేరుగాంచిన మల్లప్పగుట్ట శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అత్యంత మహిమగలఅతి పురాతన దేవాలయమని, భక్తులు కోరిన కోరికలు నెరవేర్చడంలో ఈ మల్లన్న స్వామి మహిమలు కొంగు బంగారం అని మల్లప్పగుట్ట ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఏమిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు.గత వారం రోజులుగా నిర్వహించిన బ్రహ్మోత్సవాలు నేడు శుక్రవారం చక్రతీర్థం,పెద్ద మంగళహారతి కార్యక్రమాలతో ఎట్టకేలకు ప్రశాంతం గా ముగిసినట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు, ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ పాండురంగారెడ్డి మాట్లాడు తూ.. ఎత్తైన కొండలపై వెలిసిన మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి దేవాలయాన్ని అంచలంచలుగా దినదినాభివృద్ధిలో భాగంగా అందరి సహకారం వల్ల నేడు ఒక కార్యరూపం దాల్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.త్వరలో ఆలయ కమిటీ నిర్వాహకులు,అందరూ రాజకీయాలకు అతీతంగా ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని పాండు రంగారెడ్డి సూచించారు. ఈ సంవత్సరం నిర్వహించిన బ్రహ్మోత్స వాలలో భాగంగా నాకు అతి సన్నితులైన పెనుమత్స విమలాదేవి-వెంకటపతి రాజు దంపతులు రూ,2 లక్షల నగదు,సినిమా ప్రొడ్యూసర్ సితార ఎంటర్ టైన్మెంట్ యాజమాన్యులు చిన్నబాబు, నాగ వంశీ,లు రూ,2 లక్షల నగదు,ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖల మంత్రివర్యులు ఆనగాని సత్యప్రసాద్ రూ,2 లక్షల నగదును దేవాలయ అభివృద్ధిలో భాగంగా విరాళాలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా మన ప్రాంతానికి చెందిన వ్యక్తులు తెలంగాణ పొల్యూషన్ బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట్ నర్సు,అడ్వకేట్ చంద్రమౌళి,గుజ్జరి ప్రకాష్,లు సాక్షి గణపతి దేవాలయానికి సుమారు ఒక లక్ష 50, వేలు,వరకు గ్రిల్స్ ఏర్పాటుకు విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో గౌరవ ఆలయ కమిటీ చైర్మన్ కౌసల్య,అధ్యక్షులు మాకం పాండయ్య, సెక్రటరీ మల్లారెడ్డి,కమిటీ నిర్వాహకులు శేఖర్ రెడ్డి, పెంటా రెడ్డి,మధు శివ శంకర్, భాస్కర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, నారాయణరెడ్డి, దామోదర్ రెడ్డి,రమేష్ నాయక్,భాస్కర్ రెడ్డి,మల్యా నాయక్,గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దోపోత్సవం



**చేవెళ్ల,ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మహాశివరాత్రి జాతర భాగంగా కన్నుల పండుగగా దోపోత్సవం నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. గురువారం రాత్రి 10 గంటల నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు దోపోత్సవాన్ని కొనసాగింది. శ్రీవారి దేవాలయ నుండి స్వామి వారి పుష్కరిణి వరకు ఊరేగింపుగా డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలివేలు మంగమ్మను సైతం పుష్కరిణి వరకు తీసుకొచ్చారు. అనంతరం చెంచు వారి ఆటపాటల మధ్య స్వామి ఆభరణాలు దోచుకున్నారు. దోపోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా సర్కిల్ ఇన్' స్పక్టర్ భూపాల్ శ్రీధర్ నేతృత్వంలో సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్ల లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పుష్కరిణి వద్ద ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పొద్దుటూరు ఎల్లారెడ్డి బృందంవారి బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక, కీర్తనలు, భజనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు వామనాచారి, కన్నా పంతులు, శ్రీపాద చారి, వైభవ్, ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగి రెడ్డి, టీఎస్ సొసైటీ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, పాటి దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్గారి మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి భక్తులు సంఖ్యలో తరలివచ్చారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలి

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికి తీయవచ్చు అని మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రదర్శనలను వారు పాల్గొని విద్యార్థులతో ప్రదర్శన వివరాలను తెలుసుకొని వారి ప్రతిభను వెలికి తీసేలా ప్రశ్నలు సంధించారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. నిరంజన్ రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ భాజపా అధ్యక్షుడు రవి కాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**చేవెళ్ల,ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** చేవెళ్ల పట్టణ ప్రజల కోసం చేవెళ్ల మాజీ ఎంపీ మంగలి బాలరాజ్, ముచ్చ నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన వైకుంఠ రథాన్ని ఎమ్మెల్సీ ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. మానవ దృక్పథంతో ముందుకు వచ్చి వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటా గౌడ్, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, మంగలి యాదగిరి, మాసన్నగారి మాణిక్య రెడ్డి, టీపీపీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మర్పల్లి కృష్ణా రెడ్డి, ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవీన ఆదర్శ హైస్కూల్‌లో సైన్స్ దినోత్సవం వేడుకలు



**కొడంగల్, (జనం సాక్షి) :** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హైస్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులుఉపాధ్యాయులు సివి రామన్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ పరికరాలు, చాట్స్ ప్రాజెక్ట్స్. తయారు చేసి ప్రదర్శించారు. స్కూల్ యాజమాన్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమములో స్కూల్ ఫౌండర్ వెంకటయ్య,ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజ్, స్కూల్ వైస్ ప్రిన్సిపల్ సంతోష,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే భక్తులకు కోసం ఉచితంగా అన్నదానం





- మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల,ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** భగవంతునికి నామస్మరణలతో అంతకుమించి జరుగుతుందని ఎమ్మెల్సీ ప్రభుత్వ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం చేవెళ్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్త పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామివారికి తీర్థప్రసాదాలను పూజారులు అందజేశారు. ఈ సందర్భంగా వారు దేవాలయ ప్రాంగణంలోని చేవెళ్ల మాజీ ఎంపీపీ బాలరాజ్, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ ఎం యాదగిరి యువ నాయకుడు వెంకటేశ్వర ఆధ్వర్యంలో చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ మహేందర్రెడ్డి ఎమ్మెల్యే కాలయాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దైవ సన్నిధిలో జాతరకు వచ్చే భక్తులకు కోసం ఉచితంగా అన్నదానం ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమన్నారు. ప్రజలకు అన్నదానం చేయడంలో ఎంతో పుణ్యం దాగి ఉందన్నారు. అన్నం స్వరూపమని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మానవసేవయే మాధవసేవాని కోణంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని వారికి సూచించారు. అలాగే జాతరలో మరో రెండు చోట్ల చేవెళ్ల కు చెందిన సెవెన్ హిల్స్ గ్రూప్ సభ్యులు, చేవెళ్ల గ్రామానికి చెందిన అత్తిలి జగన్నాథ్ రెడ్డి సైతం ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్సీ యాదయ్య ప్రారంభించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండారీ ఆగి రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల, సొసైటీ చైర్మన్ లు దేవర వెంకటరెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ యం బాలరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ యాదగిరి, టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, వీరేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ వైస్ చైర్మన్ మాణిక్య రెడ్డి, బి నర్సింలు, మాజీ డైరెక్టర్లు కృష్ణ, నాయకులు కావడి తిరుపతిరెడ్డి, మాణిక్య ప్రభు, దామోదర్ యాదవ్, నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, మాణిక్యం, వెంకటేష్, యాదయ్య, బాలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- మార్చి 2న ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా జాబ్ మేళ ఏర్పాటు
- నిరుద్యోగ మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర టాస్క్ సిఓఓ-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి ఫిబ్రవరి 28(జనం సాక్షి):** ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలందరికీ ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో ఆమనగల్ పట్టణంలో ఆదివారం మార్చి 2న జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం జనంసాక్షి మీడియాతో మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలోని మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో వారికి ఉపాధిని కల్పించ దానికి ఆమనగల్ పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించే జాబ్ మేళాను అర్హత,ఆసక్తి ఉన్న నిరుద్యోగ మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జాబ్ మేళాలో ఎంపికైన మహిళలకు తుక్కుగూడ ప్రాంతంలోని ఎలక్ట్రానిక్ కంపెనీలలో సకల సౌకర్యాలతో ఉద్యోగ అవకాశా లను కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ఉద్దేశంతోనే ఆదివారం మార్చి 2న ఆమనగల్ పట్టణంలోని కాటన్ మిల్లు ఎదురుగా ఉన్న ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో జాబు మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇప్పటివరకు నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన జాబ్ మేళాలో 100మందికి పైగా మహిళలకు ఉద్యోగ అవకాశాలను కల్పించినట్లు చెప్పారు.జాబ్ మేళాలో పాల్గొనే మహిళలకు కనీసం 18 సంవత్సరాల నుండి 33 సంవత్సరాల వయసు కలిగి ఉండి,కనీసం 10తరగతి పాస్,ఫెయిల్ అయినవారితో పాటు ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటె క్నిక్, డిప్లమా చదివిన విద్యార్థినీలు జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు.ఇట్టి అవకాశాన్ని ప్రతి నిరుద్యోగ మహిళలందరూ పెద్ద ఎత్తున జాబ్ మేళాలో పాల్గొనాల్సిందిగా పిలుపునిచ్చారు.



**ఎంఈఓ వసంత కుమారి పదవివిరమణ సమావేశానికి ఎంపీ ఈటెల**

**శామీర్ పేట (జనం సాక్షి) :** మండల విద్యాధికారి,తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు జె.వసంత కుమారి పదవి విరమణ సభ తూంకుంట లోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి హాజరై ఉపాధ్యాయ వృత్తిలో సుమారు 36 సంవత్సరాలు పలు పాఠశాలలలో సేవలందించి పదవి విరమణ పొందిన శామీర్ పేట్ మండల విద్యాధికారి, తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె వసంత కుమారి కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ విజయ కుమారి,ఉపాధ్యాయ యూనియన్ నాయకులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే-ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం

**త్వరలో జిల్లా మహాసభలు**



**చేవెళ్ల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే-ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రూర్ లోని శ్రీరస్థు బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫిసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన కాంతిపుంజం సి.వి.రామన్

**కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్**





**తాండూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి) :** విజ్ఞాన కాంతిపుంజం సి.వి.రామన్అని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ అన్నారు.శుక్రవారం పట్టణంలో ని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ (కెవిసిఎస్)లో నేషనల్ సైన్స్ డేని ఎంతో ఉత్సాహంతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక ప్రత్యేక నృత్య ప్రదర్శన భారతీయ విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత మరియు కీర్తిని ప్రదర్శించారు. ప్రేక్షకులను దాని సృజనాత్మక ప్రాతినిధ్యంతో ఆకర్షించారు.ఈ సందర్భంగా కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ స్వయంశక్తితో కాకలుతీరిన శాస్త్రజ్ఞుడిగా తయారై, నోబెల్ బహుమతి సాధించి, దేశంలో అనేక పరిశోధనా సంస్థలు స్థాపించి, సర్వస్వం దేశానికి అర్పించగలగడం కేవలం చంద్రశేఖర్ వెంకట రామన్ వంటి అద్భుత వ్యక్తులకు మాత్రమే సాధ్యపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



**మల్కాజ్గిరి ఎమ్మెల్యే సహకారంతో విద్యార్థుల శాస్త్రీయ యాత్ర**

**అల్వాల్ ఫిబ్రవరి 28(జనం సాక్షి):** నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని రాష్ట్రపతి భవనంలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షించేందుకు మల్కాజ్గిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక బస్సుల ద్వారా బయలుదేరారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మర్రి లక్ష్మారెడ్డి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థ విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పించింది. అల్వాల్ పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ యాత్రకు ముందు శాస్త్రానికి ఆరాధ్యుడైన సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళి అర్పించారు. విద్యార్థులతో పాటు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మచ్చ బొల్లారం అధ్యాపకులు కూడా ఈ శాస్త్రీయ ప్రదర్శనను సందర్శించారు. బి.ఆర్.ఎస్ నాయకులు సురేష్ మాట్లాడుతూ, "మల్కాజ్గిరి ఎమ్మెల్యే విద్యార్థుల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తున్నారు. రాష్ట్రపతి భవనంలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శనను వీక్షించే అవకాశం కల్పించడం విద్యార్థులకు గొప్ప ప్రేరణ" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందిగంట శ్రీధర్, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, యాదగిరి గౌడ్, పవన్ కుమార్, చరణ్ గిరి, శ్రీనివాస్, అరుణ్, మల్లేష్, హనుమంత రమేష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సురేష్, బి ఆర్ ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్, మహేష్, జావిద్, పవన్, రేవంత్ రెడ్డి, శరణగిరి, సందీప్ రెడ్డి, సతీష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



దిల్కుషా గెస్ట్ హౌస్ లో తెలంగాణ నూతన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం రేవంత్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రొటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అద్దంకి దయాకర్

**హైదరాబాద్ (జనంసాక్షి)**



# శంకర్పల్లిలో తాత్కాలిక పోలీస్ స్టేషన్ ప్రారంభం




**శంకర్పల్లి ఫిబ్రవరి 28(జనంసాక్షి ) :** శంకర్ పల్లి లోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక పోలీస్ స్టేషన్ ను శుక్రవారం రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ప్రారంభించారు. శంకర్ పల్లి లోని పాత పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరడంతో అక్కడ నూతన భవనం నిర్మించనున్నారు. అప్పటివరకు తాత్కాలికంగా కార్యకలాపాలు కొనసాగించేందుకు కోసం ఏర్పాటుచేసిన తాత్కాలిక పోలీస్ స్టేషన్ ను నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్, శంకరపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.కొత్తగా భవనం నిర్మించేందుకు సుమారు ఒక సంవత్సరం పడుతుందని అప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధితులకు,పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఉండేందుకోసం ఏర్పాటు చేశారు.తాత్కాలిక పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన అనంతరం డిసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ.. శంకర్ పల్లి పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నందున ఒకే మండలంలో రెండు పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం శంకర్ పల్లి లోని పోలీస్ స్టేషన్లో పాత భవనాన్ని కూల్చివేసి ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఆధునిక హంగులతో కూడిన భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు.శాంతిభద్రతల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.శంకరపల్లి లో రోడ్ల విస్తరణ జరిగినప్పటికీ ట్రాఫిక్ నియంత్రణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిబంధనలు పాటిస్తూ వాహనదారులు తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ముందుకు సాగాలని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహందారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇతర వాహనాల వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పోలీసులు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తారని సూచించారు. గ్రామాలలో కూడా బెల్ట్ షాపుల నియంత్రణకు ఎక్సైజ్ అధికారులకు సూచించడంతోపాటు పోలీసులు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్, రైల్వే స్టేషన్ వైపు, సంగారెడ్డి,చేవెళ్ల వైపు రోడ్లపై రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలబెట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుందనే విషయాన్ని విలేకరులు నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా మున్సిపల్ అధికారులతో కలిసి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, మోకిలా సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.